# సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 28-06-06, జిన్నూరు

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మనందరకు గురువు అయిన వ్యాసుడు ఋణం మనం తీర్చుకోలేము. వ్యాసుడు పౌర్ణమి రోజున పుట్టాడు. ఆయన పుట్టిన రోజును గురుపూర్ణిమగా ఎవరి గురువును వారు ఆరాధించుకోమని సాంప్రదాయం మన పెద్దలు ఏర్పాటు చేసారు. మన భారతీయ సాంప్రదాయానికి వాల్మీకి మహర్షి, వ్యాస మహర్షి ప్రాచీనమైనవారు, ఈ ఇద్దరిని మనం మర్చిపోలేము. వేదవ్యాసుడు అని ఎందుకు పిలుస్తారు అంటే ఆయనకు ముందు వేదాలు అన్నీ ఒక గుట్టకింద ఉండేవి, ఆ వేదరాశిని ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం అని నాలుగు వేదాలుగా విభజించాడు కాబట్టి ఆయనకు వేదవ్యాసుడు అని పేరు వచ్చింది. వేదంలో ఒక్క భగవంతుడి గురించే చెప్పారు, ఆత్మజ్ఞానం గురించే చెప్పారు ఇంక ఏమీ చెప్పలేదు అనుకొంటారు. వేదంలో బ్రహ్మజ్ఞానం గురించి చెప్పటమే కాదు, మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాల గురించి, సమస్యల గురించి అన్ని విషయాలు వివరంగా చెప్పారు. మన పెళ్ళిలో చదివే మంత్రాలు అయినా, చనిపోయిన తరువాత చేసే కార్యక్రమాలు అన్నీ కూడా వేదంలో నుండి తీసుకొన్నవే, ఎవరి సొంతం కాదు. మనలో మంచితనం ఉంటే ఇతరులలో మంచితనం మనకు తెలుస్తుంది, మనలో మంచితనం లేదు అనుకో ఇతరులలో మంచితనం ఉన్నా అది మనకు కనబడదు. మీరు ఇతరులకు అవసరమైతే సహకరించండి, పీడించవద్దు. పరులను పీడిస్తే మీకు భవిష్యత్‌లో పాపం వస్తుంది, పరులకు సహకరిస్తే పుణ్యం వస్తుంది. పాప ఫలితం దుఃఖం, పుణ్య ఫలితం సుఖం. భారతం వ్రాసి వ్యాసుడు ఒక విషయం చెప్పాడు. ఈ భారతంలో లేని విషయం ప్రపంచంలో ఎక్కడా ఉండదు. ప్రపంచంలో రకరకాల మనుషులు ఉంటారు. ఇందులో ఏ రకమైన మనిషి అయినాసరే భారతంలో చూస్తే వీడికి సరిపడ మనిషి ఉంటాడు. అయితే భారతం చదివే ఓపిక, అర్థంచేసుకొనే బుద్ధి మనకు లేదు. భారతాన్ని 'పంచమ వేదం' అంటారు.

మీకు చిరాకుగా ఉంది అనుకోండి, అది మీ మొఖంలో కనిపిస్తూ ఉంటుంది. మీ ఇంట్లోవారు మీ మీద కోపంగా ఉన్నారు అనుకోండి, వారు మిమ్మల్ని నోటితో తిట్టకపోయినా వారి కోపం కళ్ళలో కనబడుతూ ఉంటుంది. ఎవరికైనా అసూయ ఉంది అనుకోండి, ఆ అసూయ మాటలు మనకు తెలుస్తూ ఉంటాయి. వారు ఏదిగా ఉంటే అది ఎలాగ కనిపిస్తూ ఉంటుందో అలాగే మనం జ్ఞాని యొక్క మొఖంలోనికి చూస్తూ ఉంటే వాడు పొందిన ఆత్మజ్ఞానం యొక్క వైభవం, హృదయంలో ఉన్న నిర్మలత్వం, ప్రేమ మొత్తానికి తెలియకపోయినా

ఎంతోకొంత మీకు తెలుస్తూ ఉంటుంది అంటాడు వ్యాసుడు. మీరు భగవద్గీత చదవండి, ఉపనిషత్‌లు చదవండి. ఉపనిషత్‌లలో ఇలా చెప్పారు, గీతలో ఇలా చెప్పాడు ఏమిటి అని మీకు సందేహాలు వస్తూ ఉంటే వ్యాసుడు వ్రాసిన బ్రహ్మసూత్రాలు మీ సందేహాల్ని కడిగేస్తాయి. రాగద్వేషాలను ఎంతకాలం అయితే విడిచి పెట్టలేరో అంతకాలం మీకు వైకుంఠంలో చోటు ఇవ్వరు, రాగద్వేషాలను మూలంతో సహా ఎవడైతే విడిచిపెట్టాడో వాడే వైకుంఠానికి వెళ్ళటానికి అర్హుడు అని వ్యాసుడు చెప్పాడు. మనం మాట్లాడేమాట మంచిది అయితే, మంచి మాటలు వింటూ ఉంటే, మన చేత మంచిది అయితే, మన సంకల్పం మంచిది అయితే మనకు మంచిబుద్ధి కలుగుతుంది, సాత్వికబుద్ధి కలుగుతుంది. సాత్వికబుద్ధి మాత్రమే హృదయంలో ఉన్న సత్యానికి దారిచూపిస్తుంది, అక్కడకు చేరుస్తుంది. భగవంతుడు నీకు కేటాయించిన పనిని హృదయపూర్వకంగా శ్రద్ధగా, ప్రేమగా ఈశ్వరార్పితంగా చెయ్యి. అలా పనిచేసుకొంటూ నీ మనస్సును అదుపులో పెట్టుకో, సజ్జనసాంగత్యం చెయ్యి, ఆగ్రహానికి గురి అవ్వకు నిగ్రహాన్ని పెంచుకో. ఇలా జీవించటం మానివేసి లోకం గొడవలు అన్నీ నెత్తిమీద పెట్టుకొని తిరగటం ఎటువంటిది అంటే గెడ్డం గీసుకోవటానికి అద్దం ముందుకూర్చొని బింబానికి గడ్డం గీయటం మానివేసి ప్రతిబింబానికి గెడ్డం గీసేవాడు ఎంత మూర్ఖుడో నువ్వు కూడా అటువంటివాడివే అన్నారు భగవాన్. ఇప్పుడు మన పరిస్థితి అలాగే ఉంది.

ఎవడి బోధ అయితే మీకు లోచూపు కలుగచేస్తుందో, మీ మనస్సును నిర్మలం చేస్తుందో, మీ మనస్సును బ్రహ్మం వైపుకు నెట్టుకొని పోతుందో వాడే సద్గురువు. ఆయన ఆకాశగంగలాంటివాడు. వర్షం కురుస్తూ ఉంటే నీరు పట్టండి అందులో నలకలు ఉండవు, అటువంటివాడు సద్గురువు. ఆత్మ అన్నా, గురువు అన్నా, ఈశ్వరుడు అన్నా ఒక్కటే. మీ మనస్సును నిగ్రహించుకోండి అని చెప్పటంకాదు, మనస్సు నిగ్రహింపబడే వాతావరణం తీసుకొనివస్తాడు, వాడు గురువు. సద్గురువు సమక్షంలో నీకు ప్రశాంతత కలుగుతుంది, నీకు తెలియకుండా లోపల పురోగమిస్తావు. నిజమైన ఆనందం నీ హృదయంలోనే ఉంది అనే భావనను కలుగజేసి, కలుగచేయటమే కాదు దానిని పొందింపచేస్తాడు. గురువు యొక్క మౌనం జ్ఞానాన్ని ఇవ్వటమే. అందులో నుండి జ్ఞానతరంగాలు, శాంతి తరంగాలు మిమ్మల్ని ముంచేస్తాయి. వాడు ఏ శాంతిని, సుఖాన్ని పొందుతున్నాడో ఆ స్థితిని పొందేవరకు మిమ్మల్ని విడిచిపెట్టడు, వాడు సద్గురువు. నేను కంచి పరమాచార్యులను చూడటానికి వెళ్ళాను. ఆయన తమిళంలో ఏదో చెపుతున్నారు. నా ప్రక్కన కూర్చొన్న వ్యక్తి ఆయన మొఖంలోనికి చూస్తున్నారు. మీకు తమిళం వచ్చా అన్నాను. నాకు తమిళంరాదు ఆయన ఎవరికో ఏదో చెపుతున్నాడు, ఆ గొడవ నాకు ఎందుకు? నాకు తమిళం వచ్చిఉంటే ఆ

మాటలలో కొట్టుకొనిపోదును, తమిళం రాకపోవటం వలన ఆయన మొఖంలో ఉన్న ప్రసన్నతను, కాంతిని చూస్తున్నాను అన్నాడు. అది సద్గురువు యొక్క వైభవం. గురువు అంటే ఆత్మ, ఆత్మ అంతటా వ్యాపించి ఉంటుంది, దానికి దూరం, దగ్గరతో సంబంధం లేదు. ఇక్కడ ఉండి అమెరికాలో ఉన్న వారిని అనుగ్రహించవచ్చు, ఆత్మ యొక్క వైభవం అట్టిది.

దేహమే నేను అనుకోవటం వలననే మీకు జన్మలు వస్తున్నాయి. దేహము నేను అనే తలంపును తీసి ప్రక్కన పెడితే పూర్వజన్మ లేదు, రాబోయే జన్మలేదు, ఆత్మలో స్థిరపడతావు. తలంపులు, విషయాలు, జన్మలు అన్నీ ఆగిపోతాయి, శాంతిలో ఆనందంలో ఊగిసలాడతావు, ఇంద్రుడికి కూడా మిమ్మల్ని చూసి అసూయ కలుగుతుంది, అది ఆత్మ యొక్క వైభవం. యాత్రలకు వెళ్లి తిరిగి మీకాళ్ళు అరగిపోయినా, ఉపవాసాలు చేసి చేసి మీ శరీరం శుష్కించిపోయినా, దానాలు చేసి చేసి మీ చేతులు అరిగిపోయినా గురువుఅనుగ్రహం లేకపోతే మోక్షం రాదు. మనం గురువు దేహం దగ్గర కూర్చోనక్కరలేదు, ఆయనతో మానసికఅనుబంధం కలిగి ఉంటే మనకు మోక్షం వచ్చేస్తుంది. మీ ఇంట్లో వారు మీకు రకరకాల సుఖాలు ఇవ్వవచ్చు, బంగారాలు, పట్టుచీరలు ఇవ్వవచ్చు, కాని ఆత్మజ్ఞానం వైపుకు మీ కళ్ళు తెరిపించి, ఆత్మ సుఖంలోనికి మిమ్మల్ని మేల్కొలిపేవాడు మీ గురువు, గురువు తప్పించి ఇది ఎవరికి సాధ్యం కాదు. జనాన్ని పోగుచేసుకొనే ఉద్దేశ్యం మాకు లేదు. నేను ప్రోత్సహిస్తే తెల్లవాళ్ళు నా చుట్టూ వందలమంది తిరుగుతారు. జనం కాదు మాకు మోక్షాన్ని ఇచ్చేది. నాకు ఈశ్వరుడి అనుగ్రహం ఉంది అనుకోండి, మీరు ఎవ్వరు ఇక్కడ కూర్చోరనుకోండి, నాకు నష్టం ఏమిటి? పొందవలసింది ఈశ్వరుని దయ, ఆయన దయ కలిగినప్పుడు మోక్షం వస్తుంది.

గురువు యొక్క అనుగ్రహం పొందటానికి ఎంతకాలం పడుతుంది అని అడుగుతున్నారు. అలా ఎదురు చూడవద్దు. గురువు మనకంటే తెలివికలవాడు. ఆయన ఎప్పుడు ఇవ్వాలి, మన జీవితాన్ని ఎలా మలుపు తిప్పాలి అని ఆయనే చూసుకొంటాడు. నీవు ఈశ్వరుని పాదాలను విడిచిపెట్టవద్దు. గురువు పాదాలను నువ్వు అంటిపెట్టుకొని ఉన్నంత కాలం నీ మనస్సు ప్రపంచం వైపుకు తిరగదు, ఆయన పాదాలను విడిచిపెడితే నువ్వు మాయలో పడిపోతావు. సద్గురువు యొక్క సాంగత్యం వలన నీకు తెలియకుండా దేహవాసన, లోకవాసన, శాస్త్రవాసన నశిస్తాయి. రాబోయే జన్మలకు కారణాలు నీలో ఎన్ని ఉన్నప్పటికీ గురువు అనుగ్రహం వాటిని కాల్చి బూడిద చేస్తుంది. ఈశ్వరానుగ్రహం గనీభవించి ఒక ముద్ద అయితే అదే ఈ కొండ, ఈశ్వరానుగ్రహం ఈ కొండరూపంలో ఉంది అంటారు రమణస్వామి. నీ మనస్సు ఎంతకాలం అయితే అంతర్ముఖం అవ్వదో అంతకాలం ఆత్మజ్ఞానం

కలుగదు. బాహ్యదృష్టిలో నుండి నీ మనస్సును మళ్ళించి అంతర్దృష్టిని కలుగచేసేవాడే నిజమైన గురువు. మూలతలంపును దాని మూలంలోనికి తోలుకొని వెళ్ళేవాడే సద్గురువు. రజోతమోగుణాలనుండి నిన్ను తప్పించి సత్వగుణ ప్రదానుడిగా చేసి, ఆ సత్వగుణం ద్వారా నీకు లోచూపు కలుగచేసి నిన్ను హృదయంలోనికి చేర్చేవాడే సద్గురువు. నాకొంపలో నుండి బయటకు తీసుకొని వచ్చి ఈ సృష్టి అంతా ఏ కేంద్రంలో నుండి వస్తోందో ఆ హృదయ కేంద్రంలోనికి నన్ను తీసుకొని పోయావు, హృదయగుహలోనికి చేరాక ఇదేనా నిజమైన ఇల్లు అని తెలిసింది, నా ఇంటికి నేను వచ్చేసాను అనిపించింది, నీ దయ అనే అస్త్రంతో గురితప్పకుండా కొట్టావు అరుణాచలేశ్వరుడా అన్నారు భగవాన్.

సద్గురువు సన్నిదానంలో మనస్సు నిర్మలం అవుతుంది. గులాబిపువ్వు నేను అందరికి వాసన ఇవ్వాలని అనుకోదు, గులాబి పువ్వు ప్రక్కన కూర్చుంటే మనకు వాసన వస్తుంది. అలాగే సద్గురువు ఉపాధిద్వారా శాంతి, జ్ఞానం, తేజస్సు ప్రవహిస్తూ ఉంటుంది. కొంతమంది ఎలా ఉంటారు అంటే గులాబిపువ్వులో ఉన్న సౌందర్యం చూడటం మానివేసి, గులాబిరేకుల యొక్క అందాన్ని చూడటం మానివేసి, గులాబి పువ్వులో నుండి వచ్చే వాసనను గ్రహించటం మానివేసి, ఆ గులాబిపువ్వు ప్రక్కన ఉన్న ముళ్ళను చూస్తారు, లోకం పోకడ ఇలా ఉంది. ఈశ్వరుడి మీద మనకు ప్రేమ కలుగుతోంది అనుకోండి, అది మన తెలివి తేటల వలన కాదు, మన సాధన వలన కాదు, అది కూడా ఆయన దయే. అది తెలుసుకొన్న వాడు ధన్యుడు. శరీరం అంతా బాడి చేసుకొని జన్మల తరబడి కష్టపడి ప్రయత్నం చేసినా పొందలేని మోక్షాన్ని, గురువు మాట వలన, చూపు వలన, ఆయన దయవలన మోక్షాన్ని నీకు అందిస్తాడు. నీరు శరీరాన్ని ఎలా శుభ్రం చేస్తుందో అలాగ గురువు బోధించి నీ మనస్సును కడిగి శుభ్రం చేసి దానికి లోచూపు నేర్పి, నీకు మోక్షానుభవాన్ని కలుగజేస్తాడు, వాడు గురువు. మీకు ఎప్పుడైనా మంచి రోజులు వస్తాయి, బాగున్నాయి బాగున్నాయి అనుకొంటాము. ఆ మంచి రోజులు నిజం కాదు, బాగున్నాయి అనుకొనేవాడు నిజంకాదు. మీకు ఎప్పుడైనా చెడ్డరోజులు రావచ్చు, కష్టంగా ఉంది అనుకొంటాము, ఆ చెడ్డరోజులు నిజం కాదు, కష్టంగా ఉంది అనుకొనేవాడు నిజం కాదు. ఇది అంతా మహాస్వప్నం అన్నాడు వ్యాసుడు. ఇది మహా స్వప్నం అన్న సంగతి పుస్తకాలు చదవటం వలన తెలియదు. గురువు అనుగ్రహం లేకపోతే ఇది స్వప్నం అన్న సంగతి మీకు తెలియదు. ఆత్మజ్ఞానం యొక్క ఫలమే మోక్షం, అది శాశ్వతమైనది. అది ఎవడు ఇస్తాడు? నీ ఇంట్లోనివారు ఇస్తారా? నీ స్నేహితులు ఇస్తారా? ఆత్మజ్ఞాన దాత గురువు. సద్గురువు మాత్రమే నీకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. కాశీలో మరణిస్తే ముక్తి, అరుణాచలాన్ని స్మరిస్తే ముక్తి. మీరు అమెరికాలో ఉన్నా ఇబ్బంది లేదు, మానసికంగా అరుణాచలాన్ని స్మరిస్తే చాలు. జ్ఞానం యొక్క వేగానికి దూరం దగ్గర అని ఏమీలేదు.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| 11-07-06 | మంగళ | గురుపౌర్ణమి మహోత్సవం, జిన్నూరు శ్రీరమణక్షేత్రం (మ॥ 2 గం॥) |
| 16-07-06 | ఆది | కాకినాడ ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు అకాడమీ కళ్యాణ మండపం (మ॥ 2 గం॥) |
| 18-07-06 | మంగళ | మాఘం, తూ॥గో॥ జిల్లా (మ॥ 2 గం॥) |

**With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.**

**- Mahabharatha**

## గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమము (జిన్నూరు)

ఉ॥ గం॥ 6-00ల నుండి మధ్యాహ్నం గం॥ 12-00ల వరకు

**సద్గురు దర్శనం**

ఉ॥ గం॥ 8-00లకు

**శ్రీ రమణ క్షేత్రంలో భగవాన్ పూజ**

మధ్యాహ్నం గం॥ 12-00లకు

**సద్గురు శ్రీ నాన్నగారు శ్రీ రమణ క్షేత్రమునకు విచ్చేయుదురు**

మ॥ గం॥ 2-00లకు

**శ్రీ వేగేశ్న శ్రీరామ వరప్రసాద మూర్తిరాజు (చిలుకూరు) దంపతులచే గురుపూజ**

మ॥ గం॥ 2-30 ని॥లకు

**సద్గురు అనుగ్రహ భాషణములు**

గమనిక :

ఉ॥ గం॥ 10-00ల నుండి మ॥ గం॥ 12-00ల వరకు ప్రసాద వినియోగము

# Plea to reduce height of POLAVARAM DAM

## Expert sees 'great threat' to RAJAHMUNDRY

State Government's irrigation engineers and officials took hasty decision regarding the plans of Polavaram project and the dam height should be pegged between 70 ft. and 90 ft. and not 150 ft. as was being planned, to avoid destruction of a vast area in case of dam break.

This was stated by a retired professor of Andhra University College of Engineering and an environmentalist T. Shivaji Rao at a press conference organised by the Gandhi Centre here on Friday.

He wanted the Government to study the project again and make plans to ensure the safety of the project as well as that of upper and lower reaches of the dam and to improve agricultural activity in all three regions of the State.

Basically, the danger that vast areas would face in case of a dam break was not explained at the public hearings held in accordance with the Environment Protection Act, said Prof. Shivaji Rao.

There was a threat of 45 lakh people living in Rajahmundry, Kovvuru, Ramachandrapuram, Mandapeta, Razole, Palakol, Bhimavaram and other towns and hundreds of villages from Kolleru lake to Korangi would face a watery grave and the prosperous area which has huge areas of fertile land and many industries would be destroyed.

- From "The Hindu"